## 'ఇంటర్‌ఫేజ్-26' ప్రారంభించిన కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్

హైదరాబాద్, మే 21 (ప్రజా దర్బార్) : కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ హైదరాబాద్ తమ ప్రతిష్ఠాత్మక సమ్మర్ ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ 'ఇంటర్‌ఫేజ్ 2026' (6 క్రెడిట్స్)ను ప్రారంభించినట్లు కేఎల్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీ వైస్ ప్రెసిడెంట్ కోనేరు లక్ష్మణ్ హవిష్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొండాపూర్ కేఎల్‌హెచ్ గ్లోబల్ బిజినెస్ స్కూల్ డీన్ ఆనంద్ బెతపూడి తోకలసి ఆయన మాట్లాడుతూ పరిశ్రమలు–విద్యాసంస్థల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడంతో పాటు విద్యార్థుల్లో కెరీర్‌కు అవసరమైన సిద్ధతను పెంపొందించే లక్ష్యంతో ఈ అనుభవాధారిత అభ్యాస కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.


# ప్రజాదర్బార్
తెలుగు దినపత్రిక
## జిల్లా అనుబంధం

శుక్రవారం, మే 22,2026 — పేజీలు : 8


# కాళేశ్వరంలో వైభవంగా ప్రారంభమైన సరస్వతీ అంత్య పుష్కరాలు
## త్రివేణి సంగమంలో పుణ్యస్నానం ఆచరించిన గవర్నర్






(పలిమెల, కాళేశ్వరం మే 21(ప్రజాదర్బార్) జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరం వేదికగా సరస్వతీ అంత్య పుష్కరాల ఆధ్యాత్మిక శోభ గురువారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. పుష్కరాల తొలిరోజే క్షేత్రానికి విచ్చేసిన రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, అదేవిధంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శిరీశెట్టి సంకీర్త్ వీరితో కలిశి త్రివేణి సంగమ గోదావరి ఘాట్ వద్ద సాంప్రదాయబద్ధంగా పవిత్ర పుష్కర స్నానం ఆచరించారు. పుష్కర ఘాట్ వద్ద సంప్రదాయ దుస్తులలో నదీ తల్లికి ప్రత్యేక పూజలు అదేవిదంగా అర్ఘ్యప్రదానం చేసిన గవర్నర్, ఆపై పవిత్ర జలాల్లో మునిగి పుణ్యస్నానం చేశారు. ఈ సందర్భంగా ఘాట్ పరిసరాలు భక్తుల శివ నామ స్మరణ వేద పండితుల మంత్రోచ్చారణలతో మారుమోగాయి. నదీ పుణ్యస్నాన అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు పుష్కర స్నానానంతరం గవర్నర్ నేరుగా శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు అదేవిదంగా అధికారులు పూర్ణకుంభంతో గవర్నర్‌కు ఘన స్వాగతం పలికారు. ఆలయంలోని యమధర్మరాజు, కాళేశ్వరుడు ముక్తీశ్వర స్వామి (ద్విలింగ దర్శనం)లను దర్శించుకుని ఆయన ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ శుభనంద దేవి అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ పండితులు గవర్నర్‌కు వేద ఆశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలు శేషవస్త్రాలను బహూకరించారు. కాళేశ్వరం వంటి చారిత్రాత్మక, త్రివేణి సంగమ పుణ్యక్షేత్రంలో పుష్కరాల్లో పాల్గొనడం నా పూర్వజన్మ సుకృతం. దేశం నలుమూలల నుండి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం అద్భుతమైన ఏర్పాట్లు చేశాయి. తాగునీరు, రవాణా, క్యూలైన్లు, వైద్య శిబిరాలు ఘాట్ల వద్ద భద్రతా చర్యలు ప్రశంసనీయం. ఈ క్షేత్రాన్ని భవిష్యత్తులో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటాం అని అన్నారు.

# బోడుప్పల్లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి
## - నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు




మేడిపల్లి,మే21(ప్రజాదర్బార్) : బోడుప్పల్ సర్కిల్ పరిధిలో మాజీ ప్రధాని భారతరత్న రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు.బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశాన్ని ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వైపు నడిపించిన దూరదృష్టి కలిగిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. సమాచార సాంకేతిక రంగ అభివృద్ధికి,గ్రామీణాభివృద్ధికి,యువతకు అవకాశాల కల్పనకు రాజీవ్ గాంధీ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ ప్రగతికి ఆయన అందించిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయ సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంటుందని తెలిపారు. అలాగే దేశ ఐక్యత సమగ్రత కోసం రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ యువత ఆయనను వాలని నాయకులు సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణతో పాటు సాంకేతిక విప్లవానికి పునాది వేసిన మహానేతగా రాజీవ్ గాంధీ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాపోలు రాములు,మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,బోడుప్పల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హరినాథ్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి,నాయకులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఒకరు మృతి.

షాబాద్ మే 21 (ప్రజాదర్బార్):- బోడం పహాడ్ గ్రామ రహదారిపై ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనడంతో సబ్బం గారి చిన్నయ్య అక్కడికక్కడే మృతి చెందగా, తిమ్మక్క చంద్రయ్య కు తీవ్ర గాయాలు ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద ఎత్తున సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సమాచారం మేరకు రహదారి పూర్తిగా గుంతలమయంగా మారడం, అలాగే వాహనదారులు అతివేగంగా ప్రయాణించడం ఈ ప్రమాదానికి ప్రధాన కారణాలని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తరచూ ఈ రహదారిపై చిన్న చిన్న ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. గాయపడిన వ్యక్తిని స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి సమీప ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల పూర్తి కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. హెల్మెట్ ధరించి ఉంటే ప్రాణనష్టం జరిగేది కాదని పోలీసులు పేర్కొంటున్నారు.

# సెంట్రింగ్ కాంట్రాక్టర్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలి
# తాపీ మేస్త్రికో హటావ్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో

అల్వాల్, మే 21 (ప్రజాదర్బార్): భవన నిర్మాణ రంగంలో సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులు సమస్యలను ప్రభుత్వం చొరవ తీసుకొని పరిష్కరించాలని అల్వాల్ సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ సభ్యులు కోరారు. గురువారం అల్వాల్‌లోని సెంట్రింగ్ అసోసియేషన్ భవనం వద్ద గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు 6వ రోజు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గృహ నిర్మాణ యజమానులు తమను గుర్తించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, తాపీ మేస్త్రికో హటావ్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ కు బచావో నినాదంతో తాపీ మేస్త్రిలతో ప్రమేయం తమ పనికి తమకే డబ్బులు ఇవ్వాలని కోరారు. అదేవిధంగా కార్మికులకు శాశ్వత గుర్తింపు కార్డులు, 55 ఏళ్లు పైబడిన వారికి నెలకు రూ.3 వేల పెన్షన్, ఈఎస్ఐ వైద్య సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. సెంట్రింగ్ మెటీరియల్ దొంగతనాలపై కఠిన చర్యలు



తీసుకోవాలని, ప్రమాదవశాత్తు మరణించిన కార్మికులకు రూ.20 లక్షల పరిహారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా ఉచిత బస్సు సౌకర్యం, ఫ్యూచర్ సిటీలో సంఘానికి 2 ఎకరాల స్థలం, నిరుద్యోగులకు శిక్షణతో పాటు వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. జాక్ సెంట్రింగ్ రేటును చదరపు అడుగుకు రూ.40 నుంచి రూ.51కు పెంచినట్లు సంఘం ప్రకటించింది. ప్రతి అమావాస్య రోజున పనిబంద్ పాటించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ కృష్ణ, మల్లేష్ యాదవ్, వై కృష్ణ, ఆర్ నర్సింలు, జి నరసయ్య, శివకుమార్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థికి ఆల్ ఇండియాలో 5వ ర్యాంక్..



ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 21: ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన డిగ్రీ కళాశాల విద్యార్థికి సి యు ఈ టి పి జి 2026 లో ఆల్ ఇండియా 5వ ర్యాంకు సాధించాడు. జిల్లా కేంద్రంలోని గిరిజన గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థి బింగ్దే శుభం ప్రతిష్టాత్మమైన సి యు ఈ టి పి జి (జఖజు ూ+)ప్రవేశ పరీక్ష 2026 లో ప్రాచీన భారత చరిత్ర సంస్కృతి, పురావస్తు శాస్త్రం విభాగంలో ఆల్ ఇండియా ఐదవ ర్యాంకు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచాడని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం శివకృష్ణ తెలిపారు. ఈ మేరకు గురువారం విద్యార్థికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించే కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో పీజీ ప్రవేశాలు కల్పించబడుతున్నాయనీ పేర్కొన్నారు. ఈ పరీక్షలో శుభం సాధించిన అద్భుత విజయంలో కళాశాల అధ్యాపకుల కృషి అతని పట్టుదలకు నిదర్శనం అని కొనియాడారు. ఈ ఘనత ద్వారా గిరిజన, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుందని కళాశాల అధ్యాపకులు తెలిపారు. సరైన మార్గదర్శకత్వం, కష్టపడి చదివితే జాతీయ స్థాయిలో కూడా ప్రతిభ కనపరచవచ్చునని, ఈ విజయం నిరూపించిందని తెలిపారు . బింగ్దే శుభం కు కళాశాల తరపున భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మల్లెం దొడ్డి గ్రామం నందు 100 రోజుల ఉపాధి హామీ పథకం లో భాగంగా...-ఉపాధి కూలీలకు మహిళాభి వృద్ధి మరియు శాఖ వారి ఆధ్వర్యంలో...-అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయడం జరిగింది

మల్దకల్ మే 21 (ప్రజా దర్బార్ ): ఈ మీటింగ్ లో మహిళాభివృద్ధి సంక్షేమ శాఖ ప్రతినిధి ప్రకాష్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులు అని తెలియజేయడం జరిగింది పిల్లలందరినీ కూడా బడి కి పంపించాలని తెలియజేయడం జరిగింది దేశ భవిష్యత్తు పిల్లల మీద ఆధారపడి ఉందని తెలియ జేయడం జరిగింది నేటి సమాజం లో పిల్లలందరినీ కూడా విద్యావంతులు చేయాలని తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది విద్య ద్వారా దేనిన సాధించవచ్చు 18 సంవత్సరాల లోపు ఉన్న బాలబాలికలందరు కూడా బడిలో ఉండాలి అని తెలియజేయడం జరిగింది, డిస్టిక్ ఉమెన్ ఎంపవర్మెంట్ జెం డర్ స్పెషలిస్ట్ చిట్టమ్మ మాట్లాడు తూ... ఆడపిల్లలందరినీ రక్షిద్దాం వారి భవిష్యత్తుకు మంచి పునాది వేద్దాం మరి ఆడ పిల్లలకు సంబం ధించి గవర్నమెంట్ అనేకరకాల సదుపాయాలు కనిపిస్తున్నది



దీనిలో భాగంగా సుకన్య యోజన పథకంను ప్రతి ఒక్క ఆడపిల్లలు వినియోగించుకోవాలని చేసుకోవా లని తెలియజేయడం జరిగింది, ఎవరు కూడా బాల్య వివాహాలు చేయరాదని చెప్పడం జరిగింది అమ్మాయికి 18 సంవత్సరాలు పూర్తిగా లేని తర్వాతనే మరియు అబ్బాయికి 21 సంవత్సరం పూర్తి గా నిండిన తర్వాతనే వివాహం చేయాలని తెలియజేయడం జరి గింది ఒకవేళ బాల్య వివాహం చేస్తే రెండు సంవత్సరాలు జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా విధించ డం జరుగుతుంది అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మహి ళా ప్రతి సంక్షేమ శాఖ ప్రతినిధి ప్రకాష్, డిస్టిక్ ఎంపవర్మెంట్ చిట్ట మ్మ గారు, చైల్డ్ లైన్ కళావతి గారు, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత, మెటీస్ తిమ్మప్ప ,రాజేష్, ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్ర గవర్నర్కు ఘన స్వాగతం పలికిన జిల్లా ఎస్పీ సంకీర్త్.

భూపాలపల్లి ప్రజాదర్బర్ ప్రతినిధి మే 21.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాలేశ్వరంలోసరస్వతి అంత్య పుష్కరాలకు తెలంగాణ రాష్ట్ర వ గవర్నర్ వీసీ శుక్ల కు జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఘన స్వాగతం పలికారు.కాలేశ్వరం లో గురువారం నుండి ప్రారంభమైన సరస్వతి అంత్య పుష్కరాలకు విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల హెలికాప్టర్ ద్వారా చేరుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఎస్పీ సంకీర్త్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు.



# 25 న బైక్ యాత్రను విజయవంతం చేయాలి :సీపీఎం కార్యదర్శిఅంజిలయ్య గౌడ్

తమరు గిద్ద మండల్ మే 21 ప్రజా దర్బార్ నారాయణ పేట జిల్లా లో ప్రధాన రహదారులన్నీ పూర్తిగా ధ్వంసంఅయి ప్రయాణం నరకయాతనగా మారిందని సీపీఎం మండల కార్యదర్శి అంజిలయ్య గౌడ్ అన్నారు.ఈ నెల 25న పాడైనా రోడ్లను బీటి వేసి పునరుద్ధరించాలని మట్టి రోడ్లను బీటి గా మార్చాలని కోరుతూ ఉల్లిగుండం నుండి నారాయణ పేట కలెక్టర్ కార్యాలయం వరకు జరుగు బైక్ యాత్రను జయప్రదం చేయాలనీ కోరుతూ ఆశన్ పల్లి,లోకుర్తి, నర్సాపూర్ గ్రామాల్లో కరపత్రాలను విడుదల చేసి ఆయన మాట్లాడుతూ క్యాతన్ పల్లి నుండి ఆశన్ పల్లి స్టేజీ వరకు ఉన్నా బీటి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యి ఆయా గ్రామాల ప్రజలు రోడ్డు ఎక్కి బైక్,ఆటోలో ప్రయాణం చేయాలంటేనే నరకం చూసినట్లు ఉ ందన్నారు. ప్రజల సురక్షిత ప్రయాణం ప్రభుత్వ



బాధ్యతని స్థానిక ఎమ్మెల్యే గుర్తించాలని అన్నారు.కార్యక్రమం లో సీపీఎం నాయకులు అరుణ్, హన్మంతు ఆశన్ పల్లి సర్పంచ్ వెంకటమ్మ గోపాల్ సంజీవ్, నర్సిహ్మ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి..

## ఆదిలాబాద్ డీసీసీ డా నరేష్ జాదవ్...

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధాని వర్ధంతి వేడుకలు..



ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 21: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి దేశానికి చేసిన సేవలు మరువలేనివని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో దివంగత భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్ కుసుమ్ ఆలం ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ ఌ జిల్లా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూల తో నివాళులర్పించారు.తదనంతరం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నరేష్ జాదవ్ మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ జీవితం యువతకు ఎంతో స్ఫూర్తి దాయకమని అన్నారు. యువతకి పెద్ద పీట వేశారని, పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకొచ్చి మహిళలకు అవకాశం కల్పించారని, దేశంలో ఐటీ రంగానికి పునాదివేసి, దేశం ఐటీ రంగంలో ముందు ఉండడానికి కారణమయ్యారని తెలియజేశారు.దేశ సమగ్రత, శాంతి, ప్రజా స్వామ్య విలువల కోసం తన జీవితాన్ని సమర్పించారని తెలిపారు.దేశ సార్వభౌమత్వాన్ని కాపాడడంలో భాగంగా ఆయన తమిళనాడులో అసాంఘిక శక్తుల చేతిలో స్వర్గస్తులవడం చాలా బాధాకరమని పేర్కొన్నారు.ఆయన ఇంకా కొన్ని రోజులు బతికుంటే దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా “ఉగ్రవాద వ్యతిరేక దినం”గా పాటిస్తున్న సందర్భంగా ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా, శాంతి, సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీ జనరల్ సెక్రెటరీ జనరల్ గంద్రత్ సుజాత, ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, ఆదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ సెద్మకి ఆనంద్ రావు,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఖిజార్ పాషా,జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ లు బండి దేవిదాస్ చారీ, గౌలి సంజయ్, సుమ, మందకిని,ఉయకే అనసూయ,ఆదిలాబాద్ మున్సిపల్ కౌన్సిలర్ లు స్వాతి మంగేష్, గుడిహత్నూర్ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు తొడసం దౌలత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెజ్జంకి అనిల్ కుమార్,జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాప్రాల్ చెరువు కట్ట వద్ద గంజాయి పట్టివేత



అల్వాల్, మే 21 (ప్రజాదర్బార్): మల్కాజిగిరి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి నవీన్ కుమార్ ఆదేశాల మేరకు, ఏఈఎస్ ముకుంద రెడ్డి పర్యవేక్షణలో ఆల్వాల్ ఎక్సైజ్ పోలీసులు యాప్రాల్ చెరువు కట్ట సమీపంలో దాడులు నిర్వహించి 2.5 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో 7 ద్విచక్ర వాహనాలు, 5 మొబైల్ ఫోన్లు సీజ్ చేశారు. గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ జి చంద్రశేఖర్, ఇన్‌స్పెక్టర్లు ఎస్ కుమారస్వామి, ఎస్ఐ సంధ్యారాణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఏనుగు సంజీవరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.

కొత్తూరు. మే 21 (ప్రజా దర్బార్): అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన ఏనుగు గోపాల్ రెడ్డి కుటుంబాన్ని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ కొత్తూరు మున్సిపాలిటీ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు సంజీవరెడ్డి తండ్రి ఏనుగు గోపాల్ రెడ్డి మరణం తనని ఎంతో కలచి వేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సంజీవరెడ్డి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ సంజీవరెడ్డి కుటుంబానికి ఆ భగవంతుడు ఎల్లవేళలా అండగా ఉండి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ డోలీ రవీందర్, మాజీ ఎంపిటిసి చింత కింది రాజేందర్ గౌడ్, నాయకులు ఏనుగు సుఖేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# పర్యాటక అభివృద్ధికి యువ ఇన్ఫ్లుయెన్సర్ల భాగస్వామ్యం అభినందనీయం:జిల్లా కలెక్టర్




ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 21: జిల్లాలోని పర్యాటక విశేషాలను ప్రపంచానికి పరిచయం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన “99 రోజుల డిజిటల్ టూరిజం ఛాలెంజ్ -- రీల్స్ కాంపిటీషన్” విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా గురువారం స్థానిక టి టి డి సి హాల్ లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొని విజేతలకు నగదు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని చారిత్రక దేవాలయాలు, అటవీ ప్రాంతాలు, ప్రకృతి అందాలు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, స్థానిక పండుగలను డిజిటల్ మీడియా వేదికగా దేశవ్యాప్తంగా పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా యువత పర్యాటక రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఆనందదాయకమన్నారు. పోటీలో పాల్గొన్న ఇన్ఫ్లుయెన్సర్లు, కంటెంట్ క్రియేటర్లు రూపొందించిన వీడియోల నాణ్యత, సమయపాలన, సోషల్ మీడియాలో వచ్చిన అత్యధిక వీక్షణల ఆధారంగా విజేతలను ఎంపిక చేసినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సృజనాత్మకంగా ఉపయోగించి జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ డిజిటల్ ప్రచారం ద్వారా హైదరాబాద్‌తో పాటు పొరుగు రాష్ట్రమైన మహారాష్ట్ర, దేశవ్యాప్తంగా ఉన్న పర్యాటకులకు జిల్లా పర్యాటక విశేషాలు చేరువయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి వినూత్న కార్యక్రమాలను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించి జిల్లాను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రథమ బహుమతి: 1.6 మిలియన్లకు పైగా వీక్షణలు సాధించిన ఆర్. సాయి కృష్ణ ద్వితీయ బహుమతి: పెందూర్ కిరణ్ తృతీయ బహుమతి: జె. రవి, తోడసం కైలాష్ సంయుక్త విజేతలుగా నిలిచారు. అదేవిధంగా పోటీలో పాల్గొన్న ఇతర క్రియేటర్లందరికీ “సర్టిఫికేట్ ఆఫ్ పార్టిసిపేషన్” అందజేసి వారి కృషిని కలెక్టర్ అభినందించారు. అనంతరం మీడియా ప్రతినిధులకు నూతన అక్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజేశ్వర్, టూరిజం అధికారి రవి కుమార్, డీపీఆర్ఓ విష్ణువర్ధన్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు, స్థానిక కళాకారులు, యూట్యూబ్ ఇన్ఫ్లుయెన్సర్లు, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి.



బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మే 21 :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35వ వర్ధంతిని బూర్గంపహాడ్ పంచాయతీ సర్పంచ్ మందా నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బూర్గంపహాడ్ సీహెచ్సీ ఆసుపత్రిలో రోగులకు నాయకులతో కలిసి పండ్లు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ మాజీ ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. భారతదేశంలో టెలికాం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీకి ఆయన ఆధ్యుడన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అమరేందర్ రెడ్డి, మహిళా నాయకురాలు బర్ల నాగమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కైపు శ్రీనివాసరెడ్డి, మహేష్, రాజేష్, సంపత్, రాజ్ కుమార్, యుగంధర్, పండు, వేణుగోపాల్, సిద్ధార్థ, బాలు, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మెట్ పల్లీ పట్టణంలోని శక్తి బార్లో దొంగతనం

మెట్పల్లి టౌన్ మే 21 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్ పల్లీ పట్టణంలోని వెంకట్రావుపేట్ ఏరియాలోని నేషనల్ హైవే కి ఆనుకొని ఉన్న శక్తి బార్ లో గురువారం దొంగతనం జరిగింది. ఉదయం యధావిధి సమయానికి బార్ తెరవడానికి వచ్చిన యజమాని లోపలికి వెళ్లేసరికి క్యాష్ కౌంటర్ చిందరవందరగా ఉంది వెంటనే గమనించిన యజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా సుమారు రాత్రి మూడు గంటల సమయంలో దొంగతనం జరిగినట్టు గుర్తించారు. వెనుక వైపు నుంచి టెర్రస్ పైన ఉన్న తలుపులను పగలగొట్టి బార్ లోపలికి చొరబడి ఈ దొంగతనానికి పాల్పడినట్టు సి సి ఫుటేజ్ లో రికార్డు అయింది. ఇది ఇలా ఉండగా గతంలో కూడా ఈ బార్ లో దొంగతనం జరిగినట్టు యజమాని తెలిపారు. గత మూడు రోజుల నుంచి వరుస దొంగతనాల పట్ల ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు.



# ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి.... లాల్ సింగ్ తండాలో తడి,పొడి చెత్త బుట్టల పంపిణీ



కుల్కచర్ల,మే 21(ప్రజాదర్బార్) ప్రజల భాగస్వామ్యం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని లాల్ సింగ్ తండా సర్పంచ్ రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని లాల్ సింగ్ తండా గ్రామపంచాయతీలో ప్రజలకు తడి,పోడి చెత్తను వేరువేరుగా ఉంచి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించే పంచాయతీ ట్రాక్టర్ సిబ్బందికి అందించేందుకు చెత్త బుట్టలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పాటించాలని,బయట వీధుల్లో చెత్తను పారవేయవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శారద, వార్డు సభ్యురాలు శివమ్మ,మాజీ సర్పంచ్ లక్ష్మీ బాయి,తండా వాసులు శంకర్ నాయక్, లక్ష్మణ్ నాయక్, గోపాల్ నాయక్, సూరారం శ్రీశైలం, దశరథ్ నాయక్,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మర్రిగూడ ఎస్ఐగా బి. రాంబాబు బాధ్యతల స్వీకారం

మర్రిగూడ, మే 21 : నల్లగొండ జిల్లా పోలీస్ శాఖలో జరిగిన తాజా బదిలీల్లో భాగంగా మర్రిగూడ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా బి. రాంబాబు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు ఆయనకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఎస్ఐ బి. రాంబాబు మాట్లాడుతూ ప్రజలకు న్యాయం జరిగేలా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. గ్రామాల్లో చట్ట విరుద్ధ కార్యకలాపాలు, గంజాయి విక్రయాలు, బెల్ట్ షాపులు, అక్రమ దందాలు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించిన ఆయన, సమాజంలో శాంతి వాతావరణం నెలకొనేలా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రజలు తమ సమస్యలను



భయపడకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని, ప్రతి ఫిర్యాదుపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎస్ఐ రాంబాబు తెలిపారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# వెంకన్న స్వామి హుండీ ఆదాయం లెక్కింపు



మల్కాజిగిరి, మే 21, (ప్రజాదర్బార్): ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను గురువారం లెక్కించారు. ఎండోమెంట్ పర్య వేక్షణ అధికారి మోహన్ రెడ్డి సమక్షంలో హుండీని లెక్కించగా, 59 రోజులకు గాను 3,66,693( మూడు లక్షల అరవై ఆరు వేల ఆరువందల తొంబై మూడు) రూపాయల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహ ణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై వెంకట రమణా చా ర్యులు, డా. తులసి వెంకట రమణాచార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, అభివృద్ధి కమిటీ మాజీ సభ్యులు సానాధి శంకర్ , గణేష్ (కన్నా), హేమంత్ కుమార్, శ్రీకాంత్, అనిత, పద్మావతి, భక్తులు రత్నమాల, గాంధీ, కె వి ఎస్ ప్రసాద్,శ్రీదేవి, మాధవి, వి.సరిత, ప్రతిభ, లక్ష్మీ, వరలక్ష్మి, దివ్య, హర్షిత, సీతాలక్ష్మి, రామలక్ష్మి, నారా యణమ్మ, ఎల్లమ్మ, నాగమల్లేశ్వరి, శ్రీలక్ష్మి, గంగా,సాయి, తదితరలు పాల్గొన్నారు.

## పాతబస్తీలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం

హైదరాబాద్, మే 21: పాతబస్తీలో మదీనా సమీపంలోని ఎస్‌వైజే కాంప్లెక్స్‌లో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. గురువారం ఉదయం ఈ కాంప్లెక్స్‌లో భారీగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఎస్‌వైజే కాంప్లెక్స్‌కు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి

మల్కాజిగిరి, మే 21, (ప్రజాదర్బార్): మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతిని గురువారం మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ విగ్రహానికి వారు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పిం చారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, భారతదేశ సాంకేతిక రంగం అభివృద్ధికి అధ్యుడు రాజీవ్ గాంధీ అన్నారు. భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధృవతార రాజీవ్ అని,దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి, నిరు పేదలకు అండగా నిలిచిన ఆపద్బాంధవుడు, యువతకు 18 ఏళ్ళకే ఓటు హక్కును కల్పి స్తూ, యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా చేసిన సంస్కరణ కర్త రాజీవ్ గాంధీ అని



కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్,చంద్ర శేఖర్, జీ ఎన్ వీ సతీష్ కుమార్,ఎస్ ఆర్ ప్రసాద్, సత్య మూర్తి, వినోద్ యాదవ్,వైనాల ప్రవీణ్, సంప త్ గౌడ్, బాబు, సత్యనారాయణ, వెంకన్న, చుంకూ శ్రీనివాస్,మంద భాస్కర్,చందు, బ్రహ్మయ్య, రామక్రిష్ణ, షకీల్, చరణ్ జిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఆలయ నిర్మాణానికి భారీగా విరాళాలు

## తీదేడు రామలింగేశ్వర స్వామి దక్షిణ మండప నిర్మాణానికి స్వచ్ఛంద సాయం

## దాతల ఉదారత అభినందనీయం: సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి

చింతపల్లి, మే 21 ప్రజాదర్బార్ చింతపల్లి మండలం తీదేడు గ్రామంలో వెలిసిన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ దక్షిణ మండప నిర్మాణానికి గ్రామ ప్రజలు, యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భారీగా విరాళాలు అందజేయడం ఎంతో అభినందనీయమని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి, ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్ అన్నారు. ?ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో దాతలు తమ విరాళాలను సర్పంచ్ సమక్షంలో ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, స్వామివారి ఆలయ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు రావడం సంతోషకరమన్నారు. ?విరాళాలు అందించిన దాతల వివరాలు: ?రూ. 5,00,116/- : గ్రామానికి చెందిన అవిరినేని నరేందర్ రావు, మర్రు రాఘవేందర్ రావు, మర్రు చంద్రశేఖర్ రావు సంయుక్తంగా ఈ భారీ మొత్తాన్ని అందజేశారు. రూ. 1,11,116/- : మోర ధనమ్మ కృపాచారి తమ వంతు



సహాయంగా అందించారు. ?రూ. 1,00,116/- : బొంతల లలిత ఆలయ నిర్మాణానికి అందజేశారు. రూ. 51,116/- : మొరుపోజు లక్ష్మిపతి, మొరుపోజు శంకరాచారి లు విరాళం ఇచ్చారు. రూ. 30,116/- : కండె పద్మ కుమారులు కండె సాయి, కండె నిలేష్ లు అందజేశారు. రామలింగేశ్వర స్వామి దక్షిణ మండప నిర్మాణ పనులు అత్యంత వైభవంగా జరిగేలా ప్రతి ఒక్కరూ తమ వంతు ఆర్థిక, శారీరక సహకారం అందించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని సర్పంచ్ స్వప్న శేఖర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇసుక మట్టి తోడుకునే అసలుదొంగవు నువ్వే -నిజయతీపరుడివే అయితే దందా ఎలా నడుస్తది..

## -నోరుందని వాగితే సహించబోను.. -కాంగ్రెస్ అంటే రైతును దోచుకోవడమా.. -దమ్ముంటే ధాన్యం కొనుగోళ్ళు పూర్తిచేయు.. -ప్రభుత్వ విప్ పై నిప్పులు చెరిగిన దాసరి..

జిల్లాప్రతినిధి పెద్దపల్లి, మే21(ప్రజాదర్బార్): వ్యక్తిగత విమర్శలు చేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహరరెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ విజయరమణారావుకి సూచించారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దాసరి మాట్లాడుతూ, రైతులు పండించిన దాన్యాన్ని సకాలంలో కొనుగోలు చేయించడంలో ఎమ్మెల్యే విజయరమణారావు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. ఎమ్మెల్యే వైఫల్యాలను ఎండగడుతున్న ప్రతిపక్ష నాయకులపై నోరు పారేసుకోవడం, ప్రజలు ఛీత్కరించుకునేల వ్యక్తిగత విమర్శలకు పాల్పడటం అలవాటుగా మారిందని మండిపడ్డారు. దాన్యం కొనుగోలు సెంటర్లలో రోజుల తరబడి వరి, మొక్కజొన్న దాన్యం కుప్పలు పేరుకుపోయినా హమాలీ, లారీలు, బార్దాన్ల కొరతవల్ల నిలిచిపోయాయని, ఇది పూర్తిగా విజయరమణారావు వైఫల్య పనితీరుకు నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే వైఖరి వల్ల రైతులు అరిగోస పడుతున్నారన్న ఆయన అకాలవర్షాలు కురిసి దాన్యం తడిస్తే రైతులకు దిక్కెవరని నిలదీశారు. ఆరుగాలం కష్టపడి పండించిన రైతు శ్రమను కాంగ్రెస్ నాయకులు దోచుకుంటున్నారని దాసరి ఘాటు వ్యాఖ్యలు చేశారు. వరి, మొక్కజొన్న తూకాల్లో మోసం, గ్రేడింగ్ పేరుతో అక్రమాలు చేస్తూ రైతును నిలువునా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సూపర్ ఫైన్, ఫైన్ రకాల ధాన్యాన్ని గ్రేడ్-1గా గుర్తించి ప్రతి క్వింటాల్‌కు అదనంగా రూ. 20 రైతులకు అందేలా చేశామని గుర్తు



చేశారు. ఇప్పుడు మాత్రం అన్ని రకాల ధాన్యాన్ని కామన్ రకం కింద చూపిస్తూ రైతులకు రావాల్సిన అదనపు డబ్బును కట్ చేస్తున్నారని ఆరోపించారు. దాదాపు లక్షల క్వింటాళ్లకు రావాల్సిన ఆ ఇరవై రూపాయలు ఎక్కడికి పోతున్నాయని ప్రశ్నించారు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేస్తున్నారని తీవ్రంగ స్పందించారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇసుక, మట్టి దందా ఎమ్మెల్యే విజయరమణారావు కనుసన్నుల్లోనే జరుగుతుందని దాసరి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే నిజాయతిపరుడే అయితే మట్టి, ఇసుక లారీలు ఎలా తిరుగుతున్నాయని ప్రశ్నించారు. తన అవినీతి, అక్రమాలు రోజుకొకటి వెలుగుచూస్తుండటంతో ప్రజల దృష్టి మరల్చేందుకే బిఆర్ఎస్ నేతలపై వ్యక్తిగత ధూషణలకు పాల్పడుతున్నాడని పేర్కొన్నారు. తన హయాములో ఒక్క రూపాయి అవినీతికి పాల్పడలేదని, నియోజకవర్గంలోని అన్ని ఆలయాలల్లో ప్రమాణం చేయడానికి తాను సిద్ధంగా ఉన్నట్లు దాసరి సవాల్ విసిరారు. ఇప్పటికైనా పద్దతి మార్చుకొని హుందా రాజకీయాలు చేయాలని విజయరమణారావుకి హితవు పలికారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు ఉప్పు రాజకుమార్, మండల అధ్యక్షుడు మర్కు లక్ష్మణ్, మాజీ ఎంపీపీలు నూనేటి సంపత్ యాదవ్, స్రవంతి మోహన్ రావు, మాజీ జడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, కౌన్సిలర్ వెన్నం సుజాత రవీందర్, ప్యాక్స్ మాజీ చైర్మన్ సందీప్ రావు, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షుడు పారుపల్లి గుణపతి, సర్పంచులు, గొడుగుల సతీష్, బోయిని శ్రీనివాస్, నాయకులు మోబిన్, పెంచల శ్రీధర్, సరేష్, సలేంద్ర రాములు, బాబు, దేవయ్య, శ్రీనివాస్ రెడ్డి, గోపి, దయాకర్, అరుణ, కొండల్ రాజా, సమ్మయ్య , తిరుపతి రెడ్డి, ముత్యాల రాజయ్య, తీగల సదయ్య, రామ్ రెడ్డి, కోయిడ శ్రీనివాస్, రాపెల్లి శ్రీను, విజయ్ రాజ్, కాశిపాక వాసు, ముఖీమ్, ఆదిల్, యూసుఫ్, నరేష్ గౌడ్, పల్లె మధు, బొడ్డుపల్లి రమేష్, ధర్మపురి, మెట్టు సమ్మయ్య,అజయ్, కిషోర్, లింగన్న, చంద్రయ్య, ప్రేమ్ సాగర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ వద్ద చర్యలు చేపడుతున్న విద్యుత్ సిబ్బంది.

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మే 21 :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక పంచాయతీలో ట్రాన్స్కో డీఈ జీవన్ కుమార్ ఆదేశాల మేరకు ఏడీఈ నర్సింహారావు పర్యవేక్షణలో ఏఈ ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం విద్యుత్శాఖ సిబ్బంది ట్రాన్స్ఫార్మర్ల వద్ద హెచ్చుతగ్గులు, లోడ్ బ్యాలెన్స్ పై చర్యలు చేపట్టారు. ఎండవేడిమి ఎక్కువగా ఉ ండటంతో పాటు వినియోగదారులు ఏసీ, కూలర్లు ఎక్కువ సామర్థ్యం మేరకు వాడుతుండటంతో ట్రాన్స్ఫార్మర్ల వద్ద హైవోల్టేజీ కారణంగా ఫీజులు ఎగిరిపోతున్నాయని.. ఈ క్రమంలో వాటిని సరిచేసేందుకు, హెచ్చుతగ్గులు చేస్తూ, లోడ్ బ్యాలెన్స్ చేస్తూ సిబ్బంది రాత్రనకా, పగలనకా పనిచేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతల కారణంగా ట్రాన్స్ఫార్మర్ల వద్ద ట్రిప్ కావడంతో ఫీజులు పోవడం జరుగుతుందని, ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతిరోజూ ఉదయం గంట, సాయంత్రం గంటసేపు విద్యుత్ కు స్వల్ప అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏడీ నర్సింహారావుతో పాటు ఏఈ ఉపేందర్ చెబుతున్నారు. దీనికి వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎల్ఎం సత్యనారాయణ, లైన్ మెన్లు పాల్గొన్నారు.

## కార్మికులకు కనీస వేతనాలు పెంచడం హర్షణీయం.

బూర్గంపహాడ్, ప్రజాదర్బార్ మే 21 :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- తెలంగాణ రాష్ట్ర కనీస వేతనమండలి 78 షెడ్యూల్ కు సంబంధించి కార్మికులకు కనీస వేతనాల పెంపుపై ఐఎన్టీయూసీ అధ్యక్షులు గోనె రామారావు గురువారం హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 1.11కోట్ల మంది కార్మిక కుటుంబాలకు ఈ వేతన పెంపుతో మేలు చేసి కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపిందన్నారు. పెరుగుతున్న ధరలు, జీవన వ్యయాల సందర్భంగా ఈ నిర్ణయం కార్మిక కుటుంబాల్లో ఉపశమనం కలిగించిందన్నారు. కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఈ నిర్ణయం ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. రాష్ట్ర కనీస వేతన మండలి సభ్యుడుగా ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యారం పిచ్చిరెడ్డి మండలిలో సభ్యులుగా ఉండటం సంతోషంగా ఉందని, ఈ వేతన పెంపులో పిచ్చిరెడ్డి కీలకపాత్ర పోషించారన్నారు. వేతన పెంపు పట్ల సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వేతన మండలి చైర్మన్ జనక్ ప్రసాద్, మంత్రివర్గ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 2.5 కేజీల గంజాయి పట్టివేత

మల్కాజిగిరి, మే 21, (ప్రజాదర్బార్): విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు, నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నా రు. అల్వాల్ ఎక్సైజ్ సీఐ జి. చంద్రశేఖర్ తెలిపిన వివరాలిలా ఉ న్నాయి. మల్కాజిగిరి జిల్లా ప్రొహిబిషన్ ఽ ఎక్సైజ్ అధికారి (డీపీ ఈఓ) నవీన్ కుమార్ ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఏఈఎస్) ముకుంద రెడ్డి పర్యవేక్షణలో అల్వాల్ ఎస్ హెచ్ ఓ బృందం ఈనెల 20 వ తేదీ సాయంత్రం యాప్రాల్ చెరువు కట్ట దగ్గర వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీ లో 5 గురు నిందితులని అదుపులోకి తీసుకుని, వద్ద నుంచి సుమారు 2.5 కేజీల ఎండు గంజాయి,5 మొబైల్ ఫోన్లు, 7 ద్వి చక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకు న్నారు.

# భూగర్భ నీరు ఉన్న ప్రజలకు నిరంధించని గ్రామ సర్పంచ్



ఆమనగల్ ప్రతినిధి మే 21 ప్రజా దర్బా రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలం లోని వేంజర్ గ్రామపంచాయతీ 3000 ఓటర్లు ఉన్నటువంటి 6000 జనాభా ఉన్నటువంటి పెద్ద గ్రామపంచాయతీ ఆకు తోటపల్లి కానీ గ్రామంలో అనేక బోర్లు ఉన్నవి భగీరథ నీటి వసతి ఉన్నది నల్లాలు ప్రతి ఇంటికి ప్రభుత్వం మంజూరు చేసి ప్రజలకు సౌకర్యము కల్పించిన ప్రభుత్వం కానీ గ్రామపంచాయతీలో ఏ వార్డులో ఏమున్నది నీటి సరఫరా ఎలా ఉన్నది తెలుసుకోకుండా అంతర్గత కాలువ నిర్మాణ పనులు సంబంధిత అధికారుల సలహా తీసుకోకుండానే తమ ఇష్టానుసారంగా అవగాహన లేని సభ్యులు గ్రామ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం నుండి లక్షలాది రూపాయలు మంజూరు అయినను గ్రామంలో ఏ వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో తెలుసుకోకుండా ఇష్టానుసారంగా అంతర్గత కాలువ నిర్మాణం పేరుతో మిషన్ భగీరథ బ్యూటీ సరఫరా పైప్లైన్ తొలగించి ప్రజలకు నీటి వసతి లేకుండా నీటి సమస్య కలిగిస్తున్నారు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అనేక బోర్లు ఉన్నవి నీటి వసతి ఉన్నది గత పాలకులు ఏ ఒక్కనాడు కూడా పాయింట్ నీటి ఇబ్బంది లేకుండా నీటి సరఫరా చేసినారు కానీ కొత్తగా ఎన్నికైన అయినటువంటి సర్పంచు నీటి సౌకర్యమున్న కూడా ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నాడని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు అంతర్గత కాల నిర్మాణ పనులను నాలుగు ఫీట్ల అంతర్గత కాళ్లు ఉన్న త్రవ్వి అందులో చిన్న పైపులు వేయిస్తూ ప్రజలకు సరఫరా నీటిని తొలగించడం వలన గత కొన్ని రోజుల నుండి నీటి సౌకర్యం లేదని ప్రజలు వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని మా గ్రామానికి మంచినీటి సౌకర్యం కల్పించాలని ప్రజా దర్బార్ రిపోర్టర్ విన్నవించారు కావున సంబంధిత అధికారులు వెంటనే చర్య తీసుకుని నీటి సరఫరా చేయాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు

# మావల స్టేషన్ సిఐగా బి డి ప్రేమ్ కుమార్



ఆదిలాబాద్ ప్రతినిధి ప్రజాదర్బార్ మే 21:మల్టీ జోన్ వన్ పరిధిలో గత వారం విడుదలైన ఐజి ఎస్ చంద్రశేఖర్ రెడ్డి ఉత్తర్వుల మేరకు ఆదిలాబాద్ ఉ మెన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఉన్న బీడీ ప్రేమ్ కుమార్ గురువారం మావల ఇన్స్పెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ముందుగాజిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ కి పూల మొక్క అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మావల మండల పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని, రాత్రి సమయాలలో గస్తీ మరింత కచ్చితంగా నిర్వహిస్తూ ఆర్థిక నేరాల నివారణకు కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా గంజాయి రహిత జిల్లా నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. మావల ఎస్ హెచ్ ఓ గా శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్ శిక్షణ పూర్తి అయ్యేంతవరకు కొనసాగనున్నారు.

## బక్రీద్ పండుగ సందర్భంగా

# తగిన వసతులు కల్పించాలని వినతిపత్రం



జగిత్యాల ప్రతినిధి మే 21 (ప్రజా దర్బార్) రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా మెట్టుపల్లి పట్టణంలోని ఈద్గాహ్‌లో నమాజీలకు తగిన వసతులు కల్పించాలని వినతి పత్రం అందించిన నాయకులు ఇస్లాంలో అత్యంత పవిత్రమైన పండుగలలో ఒకటైన బక్రీద్ 28నాడు జరుపుకోనున్నాము. ఈ సందర్భంగా మెట్టుపల్లి పట్టణం మరియు చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది ముస్లింలు ఈద్గాహ్‌లో సామూహిక ఈద్-ఉల్-అజహా నమాజ్‌లో పాల్గొంటారు. పండుగను భక్తి శ్రద్ధలతో, ఎటువంటి ఇబ్బంది లేకుండా జరుపుకోవడానికి క్రింది వసతులు వెంటనే కల్పించాలని వినయపూర్వకంగా కోరుతున్నాము. ఈద్గాహ్ ప్రాంగణం, పరిశుభ్రత, ప్రవేశ మార్గాలు, పరిసరాలను పండుగకు 2 రోజుల ముందు పూర్తిగా శుభ్రం చేయించి, చెత్త, పిచ్చి మొక్కలు తొలగించాలనీ నీటి సౌకర్యం నమాజీల కోసం తాగునీటి ట్యాంకర్లు మరియు వుజూ కోసం తగినన్ని నీటి ఏర్పాట్లు చేయాలి. ఎలాంటి విద్యుత్ అంతరాయము లేకుండా ఏర్పాటు చేయాలి. అలాగే ఈద్గాహ్ వద్ద ప్రతిష్ట బందోబస్తు శాంతిభద్రతల పరిరక్షణకు తగిన పోలీస్ బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాటు చేయాలని తాత్కాలిక సౌకర్యాలు ఎండ,వర్షం నుండి రక్షణ కోసం తాత్కాలిక పందిరి, బారికేడ్లు ఏర్పాటు చేయాలి. పై వసతులు వల్ల ముస్లిం సోదరులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పండుగను జరుపుకోగలరాని . మీరు తక్షణమే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి, పనులు పూర్తి చేయించాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో మెట్ పల్లి మార్కాజి ఇంతేజమి కమిటీ (సదర్) ఆఖ్తర్ జానీ,( ఏ ఐ ఎం ఐ ఎం ) మెట్ పల్లీ టౌన్ ప్రెసిడెంట్ మొహమ్మద్ అఖిల్, కౌన్సిలర్ అజీమ్,నదీమ్, మల్లాపూర్ సత్తార్, మహబూబ్ అజీమ్ ముల్సబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి

అడ్డాకుల మే 21 (ప్రజా దర్బార్) అడ్డాకుల : దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అడ్డాకుల మండల కేంద్రంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీహరి, సర్పంచ్ దశరథ రెడ్డి, మాట్లాడుతూ. భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీ నిపరిచయంచేశారని,సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు పొందారు అన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలి అని, ఆయన ఆకాంక్షించారని,దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహానీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. ఈ జిల్లా కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, సర్పంచ్ చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

ముత్తారం,మే21(ప్రజాదర్బార్)బేగంపేట ఓడేడు ప్రధాన రహదారిలోని మచ్చుపేట బస్టాండ్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన నెత్తెట్ల రమేష్ గోదావరిఖనిలో జరిగిన లారీ అసోసియేషన్ సమావేశంలో పాల్గొని బుధవారం రాత్రి తన ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో మచ్చుపేట బస్టాండ్ సమీపంలో రహదారిపై తూకం వేసి ఉన్న వరి ధాన్యం బస్తాలను ఢీకొని తీవ్ర గాయాల పాలయ్యారు గమనించిన స్థానికులు ముత్తారం పోలీసులకు 108 కు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు 108 వాహనంలో ప్రమాద బాధితున్ని కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి కి తరలించగా పరీక్షించిన వైద్యులు పరిస్థితి విషమంగా ఉందని తెలపడంతో మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. రహదారులపై వరి ధాన్యం ఆరబోయడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిసిన దాన్యం కొనుగోలు నిర్వాహకులు నిర్లక్ష్యాన్ని వీడలేదు రైతులకు ధాన్యం ఆర బోయడానికి కొనుగోలు కేంద్రాల్లో సరైన సౌకర్యాలు లేక చాలామంది రైతులు రహదారుల పైన ఆరబోస్తున్నారు వేసవిలో ఆరబోసిన ధాన్యం లో తేమశాతం ఒకటి రెండు రోజుల్లోనే పూర్తిగా తగ్గిన ధాన్యం కొనుగోలులో సిబ్బంది నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది రహదారులపై ఆరబోసిన ధాన్యాన్ని ముందుగా తూకం వేసి పంపించాల్సి ఉండగా ఐకెపి సిబ్బంది ఆ దిశగా చర్యలు చేపట్టలేదు అచ్చుపేట బస్టాండ్ సమీపంలో రహదారిపై తూకం వేసిన ధాన్యం బస్తాలు లోడింగ్ చేయకుండా ఉండటంతోనే ప్రమాదం జరిగిందని ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి రహదారిపై ఆరబోసిన వరి ధాన్యమును త్వరగా తూకం వేసి పంపించాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



చౌటుప్పల్ మే 21 (ప్రజా దర్బార్ ) భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి సందర్భంగా రాజీవ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజీవ్ స్మారక భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆధునిక భారత నిర్మాణ శిల్పిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని అన్నారు. ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు సాంకేతిక విప్లవానికి నాంది పలికి కంప్యూటర్ యుగాన్ని తీసుకొచ్చిన నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. యువతకు రాజకీయ హక్కులు కల్పించేందుకు 21 ఏళ్ల వయస్సు నుండి 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించిన ఘనత కూడా రాజీవ్ గాంధీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, దూరదృష్టి కలిగిన నాయకుడని ఇంద్రసేనారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, రాజీవ్ ట్రస్ట్ ఉపాధ్యక్షులు జింద్రు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.ఏ ఖయ్యూం, కార్యదర్శి నల్ల నరసింహ, నాయకులు చింతల సాయిలు, ఆవుల యేసుదాసు, కంచర్ల జంగయ్య, మాదని గోపాల్, బండమీది ఎల్లయ్య, ఎండీ చాంద్ పాషా, ముత్యాల గణేష్, ఉదరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మ్యూజియం ప్రారంభం:

కాళేశ్వరం,మే21,ప్రజాదర్బార్: రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా దంపతులు గురువారం 1.20 కోట్ల వ్యయంతో నిర్మించబడిన నూతన మ్యూజియంనుకంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతితో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మ్యూజియంను పరిశీలించి, అందులో ఏర్పాటు చేసిన విభిన్న శిలా సంపదను ఆసక్తిగా వీక్షించారు. ఈ మ్యూజియం చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా నిర్మించబడినదని గవర్నర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా యువత మరియు విద్యార్థులు ఈ మ్యూజియంను సందర్శించి శిలా సంపదపై అవగాహన పెంపొందించుకోవాలని ఆయన సూచించారు. శిలా సంపద మ్యూజియం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దేవాదాయ శాఖ కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలు కాల్చడం వల్ల భూసారం దెబ్బతింటుంది



మునుగోడు మే 21 (ప్రజా దర్బార్) పంట మిగులు అవశేషాలను కాల్చడం వల్ల జరిగే నష్టాల గురించి కొరటికల్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి టి. వెంకటేష్ మాట్లాడుతూ వరి కొయ్యలను మరియు పత్తి పంట మిగులు అవశేషాలను కాల్చడం వలన భూమిలోని సేంద్రియ పదార్థం, ముఖ్యమైన పోషకాలు మరియు ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించిపోతాయని,గాలి కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి ముప్పు వాటిల్లి ప్రజల ఆరోగ్యానికి హానికర పరిస్థితులు ఏర్పడతాయని, భూమి నీటి నిల్వ ఉంచుకునే సామర్థ్యం తగ్గిపోతుందని రైతులకు తెలిపారు. అందువల్ల పంట కోత అనంతరం పంటలో మిగులు అవశేషాలను కాల్చకుండా భూమిలోనే కలియ దున్నాలని. వరి కొయ్యలను భూమిలో కలియదున్ని ఎకరాకు రెండు బస్తాల సింగిల్ సూపర్ పాస్పేట్ వేస్తే పంట అవశేషాలు త్వరగా కుళ్ళిపోవడానికి సహాయపడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య మాట్లాడుతూ వరి కొయ్యలను మరియు పత్తి పంటలో మిగిలిన అవశేషాలను కాల్చకుండా నేలలో కలియదున్నడం ద్వారా భూమిలో సేంద్రియ కర్బన శాతం పెరిగి భూమి సారవంతత మెరుగుపడుతుందని, ఉపయోగకరమైన సూక్ష్మజీవులు నశించిపోకుండా కాపాడుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొరటికల్ గ్రామ సర్పంచ్ అద్దంకి రామలింగయ్య, ఉప సర్పంచ్ మందుల అంజయ్య, వ్యవసాయ విస్తరణ అధికారి తేలుకుంట్ల వెంకటేష్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

# సమస్యపై "చలో జవహర్ నగర్" పిలుపు

### - శాశ్వత పరిష్కారం కోసం పట్నం మహేందర్ రెడ్డి పర్యటన -

### జవహర్ నగర్ ప్రజల ఆరోగ్యం...మన అందరి బాధ్యత

మేడిపల్లి,మే21(ప్రజాదర్బార్) : జవహర్ నగర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనే లక్ష్యంతో మేడ్చల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో "చలో జవహర్ నగర్ డంపింగ్ యార్డ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జవహర్ నగర్ డంపింగ్ యార్డ్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. జవహర్ నగర్ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా డంపింగ్ యార్డ్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం, వైఫల్యాల వల్ల సమస్య రోజురోజుకు మరింత తీవ్రమైందని విమర్శించారు. డంపింగ్ యార్డ్ నుంచి వెలువడుతున్న కాలుష్యం స్థానిక ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని,చిన్నపిల్లలు,వృద్ధులు అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని స్థానిక ప్రజలు చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని పలువురు ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు కలిసి జవహర్ నగర్ సమస్య తీవ్రతను వివరించారని చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అఖిలపక్ష సమావేశం నిర్వహించి డంపింగ్ యార్డ్ సమస్యపై సమగ్ర చర్చలు జరిపినట్లు వెల్లడించారు. ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుండటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. జవహర్ నగర్ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు విచ్చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులకు మద్దతుగా కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజాసంఘాలు, యువత,స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.

# రైతుల ధాన్యాన్ని తక్షణమే తూకం వేసి రికార్డు నమోదు చేయాలి

మద్దూర్, మండల్ మే 21 ప్రజా దర్బార్ మద్దూర్ మండలంలోని దొరేపల్లి భూసంపట్టి ఎఫ్‌పీఓ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి, జాన్ సుధాకర్, ఆకస్మికంగా సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని మిల్లులకు తక్షణమే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాలలో ఎక్కువకాలం నిల్వ ఉండకుండా వెంటనే రవాణా చేయడం ద్వారా వర్షాలు, తేమ వంటి సమస్యల వల్ల నాణ్యత దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి, కేంద్రంలో రైతులతో మాట్లాడి వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యానికి తక్షణమే తూకం వేసి, రికార్డులు నమోదు చేసి, సకాలంలో మిల్లులకు తరలించేందుకు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అదేవిధంగా కేంద్రంలో తార్పాలిన్లు, తాగునీరు మరియు ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం మద్దూర్ తహసీల్దార్ శ్రీ మహేష్ గౌడ్ గారు మరియు మండల వ్యవసాయ అధికారి శ్రీ ఎ. ప్రవీణ్ కుమార్ గారు అప్పిరెడ్డిపల్లి మరియు చాన్వార్ వరి కొనుగోలు కేంద్రాలను సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, రైతులు ఎక్కువసేపు వేచి ఉండకుండా తక్షణమే ధాన్యం తూకం ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా రవాణా ఏర్పాట్లు పటిష్టంగా చేయాలని సూచించారు. వర్షాకాల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధాన్యాన్ని భద్రంగా నిల్వ చేయడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సమర్థవంతంగా కొనుగోలు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

# ఆకస్మిక తనిఖీతో అప్రమత్తమైన కొందుర్గు పోలీస్ స్టేషన్

**--ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ ఆకస్మిక సందర్శన --రౌడీ షీట్లు, కేసు నమోదు విధానం, పోలీస్ పనితీరుపై సమగ్ర సమీక్ష --ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం : కమిషనర్ --కొందుర్గు మండల ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో**


కొందుర్గు మే 21(ప్రజాదర్బార్):- కొందుర్గు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను గురువారం రోజు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో నిర్వహణ, కేసుల నమోదు విధానం, రౌడీ షీట్లు, అనుమానితుల షీట్లు, సమాధులు మరియు వివిధ కేసులకు సంబంధించిన రికార్డులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన ప్రతి కేసు పురోగతిని తెలుసుకుంటూ, కేసుల విచారణ వేగవంతంగా సాగాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రజలకు త్వరితగతిన న్యాయం అందేలా ప్రతి కేసును బాధ్యతాయుతంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లోని రికార్డు నిర్వహణ విధానం, ఫైళ్ల భద్రత, డాక్యుమెంటేషన్ పద్ధతులను పరిశీలించిన కమిషనర్, స్టేషన్ పరిసరాల పరిశుభ్రతపై కూడా ప్రత్యేక దృష్టి సారించారు. పోలీస్ స్టేషన్ క్వార్టర్లు, సిబ్బంది వసతి గదులు, ప్రాంగణాన్ని తనిఖీ చేసి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు అధికారులతో సమావేశమై, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకం పెరగాలంటే సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కమిషనర్ శ్రీ తరుణ్ జోషి పోలీస్ సిబ్బందికి పలు ముఖ్య ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా డయల్-100 కాల్స్‌పై తక్షణ స్పందన ఇవ్వాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు వెంటనే సహాయం అందేలా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి కాల్‌ను సీరియస్‌గా తీసుకొని స్పందన సమయాన్ని తగ్గించాలని సూచించారు. ఇటీవలి కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం, పోక్సో కేసులపై గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ముఖ్యంగా యువత మరియు విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించడం ద్వారా నేరాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. అదేవిధంగా రహదారి ప్రమాదాలను తగ్గించేందుకు "అరైవ్ అలైవ్" కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. హెల్మెట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మద్యం సేవించి వాహనాలు నడపకూడదనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మండల పరిధిలో నేరాల నియంత్రణతో పాటు నిరుద్యోగ భృతి కేసులు తగ్గించే దిశగా ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు. ప్రతి గ్రామాన్ని తరచుగా సందర్శిస్తూ గ్రామ పెద్దలు, యువత, మహిళలతో సమావేశమై చట్టాలపై అవగాహన కల్పించాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో శిరీష, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు. కొందుర్గు ఎస్సై రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది. పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీతో సిబ్బందిలో మరింత బాధ్యతాభావం పెరిగిందని, కమిషనర్ ఇచ్చిన సూచనలు ప్రజలకు మెరుగైన భద్రతా సేవలు అందించడంలో ఉపయోగపడతాయని అధికారులు తెలిపారు.



# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి సిబ్బందికి శిక్షణ

**- జిల్లా కలెక్టర్ గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ ఆధ్వర్యంలో**

(ప్రజాదర్బార్ /మహబూబునగర్) తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జిల్లా, డివిజన్, స్థాయి ప్రజావాణిలో అందుతున్న ఫిర్యాదులను పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలలో భాగంగా, కుష్బూ గుప్త దేశాల మేరకు గురువారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో కంప్యూటర్ ఆపరేటర్లు, జూనియర్ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖల నుండి అలాగే ఎం.పీ.డీ.ఓ, తహసిల్దార్ కార్యాలయాల నుంచి ఒక్కో కంప్యూటర్ ఆపరేటర్, ఒక్కో జూనియర్ అసిస్టెంట్ కు ప్రజావాణి సి.జి.జి పోర్టల్ పై సమగ్ర శిక్షణ అందించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ.. శిక్షణలో వివరించిన అంశాలను సిబ్బంది పూర్తిగా అవగాహన చేసుకుని ఇచ్చిన సూచనలను కచ్చితంగా పాటించాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను 30 రోజులలోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్ రెడ్డి, జిల్లా పరిపాలన అధికారి సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.



# భూగర్భ జలాల సంరక్షణ అందరి బాధ్యత:ఎంపీడీఓ మోసిన్ బిన్ అహ్మద్

అడవిదేవులపల్లి, మే 21 ప్రజా దర్బార్:మండలంలోని ముల్కచర్ల, బంగారికుంటతండ, కొత్తనందికొండ,గోన్యతండ గ్రామపంచాయతీలలో జలసంచాయి జన భాగీదారి జల శక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో ఎండి మోసిబిన్ మహమ్మద్ పాల్గొని మాట్లాడారు తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో కళాజాత బృందాలు ప్రదర్శించిన ఆటపాటలు,ప్రదర్శనలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. నీటిని పొదుపుగా వాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు జలవనరులను అందించగలమని, ప్రతి ఇంట్లోనూ తప్పనిసరిగా ఇంకుడు గుంతలను ఏర్పాటు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ఏపీవో సూర్యనాయక్ మాట్లాడారు వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భంలోకి ఇంకేలా చర్యలు తీసుకోవాలన్నారు. అందుకోసం చెరువుల్లో పూడికతీత పనులు,ఫార్మ్ పాండ్లు పంట కుంటలు,చెక్ డ్యామ్‌ల నిర్మాణం విస్తృతంగా మొక్కల పెంపకాన్ని చేపట్టాలని కోరారు. పర్యావరణ పరిరక్షణతోనే భూగర్భ జలాలు వృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామ పంచాయతీల సర్పంచులు పాతులోతు మాంగిని,మూడవత్ సేవ,రమావత్ జయమ్మ,పాతులోతు లక్ష్మి,టీఏ వినోద్,పంచాయతీ కార్యదర్శులు రవికుమార్,భిక్షపతి,శ్రీనివాస్,ఉపాధి హామీ కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు

ఇల్లందకుంట ప్రతినిధి మే 21, (ప్రజా దర్బార్): ఇల్లందకుంట మండల కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ దేశ ఆధునికీకరణలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. యువతకు రాజకీయాల్లో ప్రాధాన్యత కల్పించిన నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెద్ది శివకుమార్, వలసాని సుమన్, కనుమల్ల సంపత్, సర్పంచులు గుత్తికొండ రవికుమార్, మూషిక కుమార్, కోరు కండ్ల శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కళ్లెం సత్యనారాయణ రెడ్డి, ఎక్కేటి సంజీవరెడ్డి, మాజీ ధర్మకర్తలు గోలి రవికిరణ్, గొడిశాల పరమేశ్వర్, బొమ్మ శ్రీనివాస్, గూడెం ఓదెలు, మీసా రాజయ్య, గోరుకుంట్ల స్వామి, మిట్ట మోహన్ రావు, మూడెడ్ల రమేష్, బుర్ర రమేష్, కేతిక తిరుపతిరెడ్డి, మంకు ఐలయ్య, జక్కు కుమార్, రేనుకుంట్ల రవీందర్, రావుల రాజబాబు పాల్గొన్నారు.



# రాత్రివేళ ఇసుక తరలింపు పై ప్రత్యేక నిఘా: శరత్ చంద్ర పవర్





మిర్యాలగూడ మే 21 ప్రజా దర్బార్:-ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. గురువారం మిర్యాలగూడ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇసుక రవాణా ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వారితో ప్రత్యేక కౌన్సిలింగ్ సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై పోలీసులు, కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడంతో ప్రభుత్వ ఆదాయం గణనీయంగా పెరిగిందన్నారు. 2024 సంవత్సరంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి రూ. 35 కోట్ల ఆదాయం వచ్చిందని, 2025 సంవత్సరంలో అది రూ. 43 కోట్లకు పెరిగిందన్నారు. ప్రస్తుతం 2026 సంవత్సరంలో ఇప్పటివరకు ఇసుక ద్వారానే ప్రభుత్వానికి రూ. 83 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా పరిధిలో ఈ సంవత్సరం ఇప్పటివరకు దాదాపు196 అక్రమ ఇసుక రవాణా కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాపై అత్యంత సీరియస్‌గా ఉందని, చట్టవ్యతిరేకంగా ఇసుక తరలింపుకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించడం, అధిక లోడ్‌తో వాహనాలు నడపడం, నకిలీ బిల్లులతో రవాణా చేయడం వంటి చర్యలు నేరమని తెలిపారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా ఇసుక తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. ట్రాక్టర్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణా గురించి సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. అక్రమ ఇసుక రవాణా కేసుల్లో ఎలాంటి పైరవీలు, సిఫార్సులు నడవవని, చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జిల్లాలో సహజ వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే అక్రమ కార్యకలాపాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,రూరల్ సీఐ పి.ఎన్.డి ప్రసాద్, ఎస్.ఐ లు లక్ష్మయ్య, కృష్ణయ్య ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



రాజాపూర్ ,మే 21 (ప్రజాదర్బార్)రాజాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవరయాంజాల్‌లో రాజీవ్ గాంధీకి ఘన నివాళులు...



శామీర్ పెట,మే21(ప్రజాదర్బార్):మాజీ ప్రధాన మంత్రి, భారత రత్న రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి సందర్భంగా మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్, శామీర్‌పేట డివిజన్ దేవరయాంజాల్‌లో గురువారం ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించిన దూరదృష్టి గల నాయకుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. కంప్యూటర్, టెలికాం రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని సాంకేతిక యుగంలోకి తీసుకెళ్లారని పేర్కొన్నారు. అలాగే 18 ఏళ్ల యువతకు ఓటు హక్కు కల్పించడం, మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేశారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ గాంధీ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని అన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పి. బాలేష్, మాజీ ఉపసర్పంచ్ టి. శంకర్ గౌడ్, మాజీ ఛైర్మన్ పి.లక్ష్మీనారాయణ,మాజీ ధర్మకర్తలు వి.మురళి గౌడ్, బి.కొండల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బి.జనార్ధన్ రెడ్డి, యస్. వేణుగోపాల్ రెడ్డి, కె.రాము,యం.సాయి కుమార్,యస్.ఆనంద్,సి.బిక్షపతి, బి. భూపాల్ రెడ్డి, కె.లక్ష్మణ్, జి.బాబు,బి. మధుసూదన్ రెడ్డి,సి.మణిదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# లారీల కొరతతో రైతన్న ఇబ్బందులు

ప్రజా దర్బార్ 21మే26 నవాబుపేట:- మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల దగ్గర కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు పెరిగిపోతున్నాయి అకాల వర్షాలు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఆరు బయట పేరుకుపోయిన ధాన్యం తడిసిపోతుందని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు ఈ విషయంపై ఉన్నత అధికారులు తక్షణమే చర్య తీసుకోవాలని రైతులు కోరుతున్నారు ,కొనుగోలు కేంద్రము నిర్వాహకులను వివరణ కోరగా లారీలు రానందున లిఫ్టింగ్ చేయలేదని లారీల కోసం ఉన్నత అధికారులకు విషయం తెలియజేశామని తెలిపారు ఈ విషయంపై ఏఈఓ ధర్మేందర్ ను వివరణ కోరగా రైతుల యొక్క టోకెన్లు అందరికీ అందించామని అన్నారు లారీల కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి, కాంగ్రెస్ ఓబిసి రాష్ట్రీయ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్,

ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మే, 21: జగద్గిరిగుట్ట మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ కార్యాలయంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ దేశం కోసం రక్తం చిందించిన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ భారతదేశం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉండటానికి రాజీవ్ గాంధీ కృషి చేశారని యువత రాజకీయాల్లో రావాలని 19 సంవత్సరాలకే యువతకు ఓటు హక్కు కల్పించాలని గ్రామ అభివృద్ధి దేశ దేశాభివృద్ధి అని గ్రామపంచాయతీలను ప్రత్యేక నిధులు ఇచ్చి అభివృద్ధి చేశారని గుర్తు చేశారు దేశంలో అనేక సంస్కరణలు తెచ్చి ప్రజల పక్షాన నిలబడి పని చేశారని ఉగ్రవాదుల దాడిలో రక్తం చిందించి దేశం కోసం దేశ ప్రజల కోసం బలిదానం అయ్యారని అన్నారు వారి ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం రాజీవ్ గాంధీ రాజ్యం ప్రజారాజ్యం కోసం తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు రాజీవ్ గాంధీకి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి యువసేన సాయి ప్రవీణ్ గౌడ్ మహిళా నాయకులకు తిరుపతమ్మ జయమ్మ తదితరులు

# నేడు ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి సమావేశం

మహబూబునగర్ అర్బన్, మే 21(ప్రజాదర్బార్): ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నేడు (22.05.2026) శుక్రవారం ఉదయం 10:30 గంటలకు జిల్లాస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా మంత్రులు, ఎం.పీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.

## నేడు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

# 99 రోజుల జిల్లా స్థాయి కార్యక్రమం

మేడ్చల్ జిల్లా,కలెక్టరేట్,మే21(ప్రజాదర్బార్): మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా పరిధిలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఈనెల 22న శామీర్‌పేట్ మండలంలోని అంతాయిపల్లిలో గల ఎస్ఎన్ఆర్ వేద్ కన్వెన్షన్ హాల్‌లో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఉన్నతాధికారులు, మున్సిపల్ చైర్‌పర్సన్లు, వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజలకు చేరవేయడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే థీమాటిక్ వారాల విజయాల ప్రదర్శన, జిల్లా అభివృద్ధి ప్రాధాన్యతల గుర్తింపు, ప్రజల భాగస్వామ్యంతో పరిపాలన బలోపేతం వంటి అంశాలపై ప్రత్యేక చర్చలు జరుగనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, భవిష్యత్తులో రానున్న కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి సమాచారం అందించనున్నట్లు వివరించారు. జిల్లా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు




## ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



అడ్డాకుల మే 21 (ప్రజా దర్బార్) అడ్డాకుల : దేశ మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, దివంగత రాజీవ్‌గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం అడ్డాకుల మండల కేంద్రంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీహరి, సర్పంచ్ దశరథ రెడ్డి, మాట్లాడుతూ. భారత దేశంలో మొట్ట మొదటిగా టెక్నాలజీ నిపరిచయంచేశారని,సమాచార సాంకేతిక పితామహుడిగా పేరు పొందారు అన్నారు. యువత రాజకీయాల్లో రాణించాలి అని, ఆయన ఆకాంక్షించారని,దేశ భవిష్యత్ కోసం గాంధీ కుటుంబం త్యాగాలు చేసింది అన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం సేవలందించిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని దేశ ప్రజల గుండెల్లో నిత్యం సంజీవుడేనని వారు పేర్కొన్నారు. ఈ జిల్లా కార్యదర్శి విజయ్ మోహన్ రెడ్డి, సర్పంచ్ చిట్టిబాబు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవాబ్ పేట్ మార్కెట్ యార్డ్‌లో కాంపౌండ్ వాల్‌కు భూమి పూజ చేసి, పి ఎ సి ఎస్ వద్ద కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

ప్రజా దర్బార్ 21 మే 26నవాబ్ పేట్ :-మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్‌లో నూతనంగా నిర్మించనున్న కాంపౌండ్ వాల్‌కు గురువారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. అనంతరం పి ఏ సి ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వడ్లు విక్రయించుకునేలా కొనుగోలు కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మార్కెట్ యార్డ్ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, కాంపౌండ్ వాల్ నిర్మాణంతో మార్కెట్‌కు మరింత భద్రత, సౌకర్యం కలుగుతాయని తెలిపారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హరి లింగం, వైస్ చైర్మన్ తులసి రామ్ నాయక్,భూపాల్ రెడ్డి,వాసు యాదవ్ ,కాజా మైనుద్దీన్,నవాజ్ రెడ్డి, బంక అంజన్ కుమార్ ,శివకుమార్, మార్కెట్ కమిటీ ప్రతినిధులు,పి ఎస్ సి సి సభ్యులు, రైతులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట ఎస్సై విక్రమ్ బదిలీ

ప్రజా దర్బార్21మే26 :-నవాబుపేట ఎస్సై ఎం విక్రమ్ గురువారం నారాయణపేట జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు ఎస్సై బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నేటి వరకు విక్రమ్ పరిపాలనలో ముక్కు సూటితనానికి నిజాయితీకి పేరుగా నిలిచారు పోలీస్ అంటేనే భయం కాదు భరోసా అని ఫ్రెండ్లీ పోలీసులు ద్వారా నిరూపించారు అలాగే మహిళలు రాత్రివేళ తిరిగే ఘనత ఎస్సై విక్రమ్ దేనని మహిళలు కొనియాడారు. ఆయన అందించిన సేవలకు మండల ప్రజలంతా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు వనపర్తి జిల్లా గోపాల్ పేట్ ఎస్సై జగన్ నవాబుపేట ఎస్సైగా నియమితమైతున్నట్లు విశ్వసనీయత సమాచారం




## తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

**- 2026- 27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందుటకు దరఖాస్తులు ఆహ్వానం -కళాశాల ప్రిన్సిపల్ కె.పి నిరీక్షణ రావు**

మహబూబునగర్, మే 21(ప్రజా దర్బార్): తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ అండ్ పీజీ కళాశాల (పురుషులు) నాగర్ కర్నూల్ (ప్రస్తుతం జడ్చర్ల సమీపంలోని నాచారం లో ఉంది) 2026 - 27 విద్యా సంవత్సరానికి ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ కె.పి. నిరీక్షణ రావు ఒక ప్రక్రియలో తెలిపారు. డిగ్రీ ప్రథమ సంవత్సరం బి.ఏ, బీ.కాం, బి.ఎస్సీ కోర్సులకు అలాగే ఇంటిగ్రేటెడ్ ఎం.ఎస్సీ(కెమిస్ట్రీ) ఐదేళ్ల పీజీ కోర్సు కు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రిన్సిపల్ తెలిపారు. తమ కళాశాలలో ఉచిత విద్య వసతితో పాటు, ఎన్. సి. సి, ఎన్. ఎస్.ఎస్ డిజిటల్ క్లాసులు, క్రీడలు, లైబ్రరీ, కంప్యూటర్ ల్యాబ్ తదితర సదుపాయాలతో బిం గ్రేడ్ సాధించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. ఎస్టి విద్యార్థులతో పాటు, ఎస్సీ, బీ.సీ, ఓ. సి కేటగిరి లకు కూడా కొన్ని సీట్లు అందుబాటులో ఉన్నాయని, ఇంటర్మీడియట్ 40 శాతం మార్కులతో ఉత్తీర్ణులై, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1,50,000, పట్టణ ప్రాంతాల వారికి 2,00,000 రూపాయలు మించకుండా ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు. ఉచిత నాణ్యమైన విద్య అలాగే వసతి కల్పించబడుతున్నది. ప్రభుత్వ గురుకుల కళాశాలలో విద్యను అభ్యసించి తమ బంగారు భవిష్యత్తును తీర్చి దిద్దుకోవాల్సిందిగా కోరారు. ఈ కళాశాలలో అడ్మిషన్ కొందగోరేవారు కళాశాలకు నేరుగా వచ్చి దరఖాస్తు ఇవ్వవలెనని తెలిపారు. మరిన్ని వివరాలకు 7659879703,8474642335 ఫోన్ నెంబర్లను సంప్రదించవల సిందిగా తెలిపారు.



# గుంటూరు డివిజన్ లో చిన్న పలకలూరు వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శుక్రవారంనాడు శంకుస్థాపన.

## - శంకుస్థాపన చేయనున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ -41.32 కోట్ల రైల్వే గేయంతో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదన

(ప్రజా దర్బార్/ విజయవాడ) గుంటూరు డివిజన్ లో చిన్న పలకలూరు వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్న కేంద్ర గ్రామీణ అభివృద్ధి అండ్ కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నేడు (22.05.2026) శుక్రవారం నాడు గుంటూరు డివిజన్ లో, గుంటూరు జిల్లాకు చెందిన, చిన్న పలకలూరు వద్ద లెవెల్ క్రాసింగ్ నెంబర్ 6 స్థానంలో నిర్మించనున్న రోడ్ ఓవర్ బ్రిడ్జికి కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ శంకుస్థాపనలు శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి మరియు గుంటూరు జిల్లా ఇన్చార్జి మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర గౌడ్ మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టిజి శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుంది. కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖల సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, నేడు22.05.2026(శుక్రవారం) నాడు గుంటూరు డివిజన్ లో, గుంటూరు జిల్లాకు చెందిన చిన్న పలకలూరు వద్ద లెవెల్ క్రాసింగ్ నెంబర్ 6 స్థానంలో నిర్మించనున్న రోడ్ ఓవర్ బ్రిడ్జికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక అండ్ సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి మరియు గుంటూరు జిల్లా ఇన్చార్జ్ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి, ఐటి , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్,ఆర్.టి.జి. శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆహార మరియు పౌరసపరాలు అండ్ వినియోగదారుల వ్యవహారాల శాఖల మంత్రి నాదెండ్ల మనోహర్ లా సమక్షంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు అలాగే రైల్వే శాఖ సీనియర్ అధికారులు కూడా పాల్గొంటారు. లెవెల్ క్రాసింగ్ నెంబర్ 6 స్థానంలో రోడ్ ఓవర్ బ్రిడ్జి (ఆర్. ఓ. బి) నిర్మాణం: గుంటూరు డివిజన్లోని గుంటూరు – నడికుడి సెక్షన్ ప్రధాన మార్గంలో, స్థానికంగా చిన్న పలకలూరుగా పిలువబడే లెవెల్ క్రాసింగ్ నెంబర్ 6 స్థానంలో రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ఆర్.ఓ.బి) నిర్మాణం జరగనుంది.




గుంటూరు – పేరిచర్ల రహదారి మధ్య ప్రయాణించే వాహనదారులకు సేవలందించే ప్రతి మార్గంలో ఈ గేటు ఉంది. ప్రనికులకు సౌకర్యం కల్పించి, అసౌకర్యాన్ని నివారించడానికి, లెవెల్ క్రాసింగ్ గేటు స్థానంలో 100 శాతం 41.32 కోట్ల రూపాయల రైల్వే గేయంతో రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ప్రతిపాదించబడింది. ఈ రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన తర్వాత, ఇది రోడ్డు మరియు రైలు రవాణా నిరంతరంగా సులభంగా సాగుతుంది అలాగే రాష్ట్ర రాజధాని అమరావతికి అవాంతరాలు లేని అనుసంధానాన్ని సులభతరం చేస్తుంది. ఇది పెరుచర్ల మరియు గుంటూరు నగరం మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గిస్తుంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో కిడ్నీ రోగులకు మెరుగైన డయాలసిస్ ఆరోగ్య సేవలు మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఉషారాణి

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి మే 21 (ప్రజా దర్బార్)నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అపెక్స్ కిడ్నీ కేర్ సంస్థ ద్వారా కిడ్నీ రోగులకుతప్పనిసరైన డయాలసిస్ సేవలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మెరుగ్గా అందుతున్నట్లు సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి తెలిపారు. నాగర్ కర్నూల్ లో 2018 ఫిబ్రవరి నెలలో కిడ్నీ రోగులకు డయాలసిస్ ఆరోగ్య సేవలు ప్రారంభమైనట్లు ఆమె తెలిపారు.ప్రస్తుతము 10 మిషన్ తో కూడిన బెడ్లు అందుబాటులో ఉన్నాయని, అందులో 9 నెగటివ్ ఉన్నవారికి, ఒక మిషన్ తో కూడిన బెడ్ హెపటైటిస్–సి,హెపటైటిస్ బి పాజిటివ్ ఉన్నవారికి డయాలసిస్ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ డయాలసిస్ సేవలు ఆసుపత్రిలో గది నెంబర్ 44 లో ఉదయం 6 గంటల నుండి ప్రారంభమై రాత్రి 8 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఒక్కొక్క కిడ్నీ రోగి అవసరమైన వారానికి రెండు లేదా మూడుసార్లు తప్పక డయాలసిస్ చేస్తున్నట్లు తెలిపారు. కిడ్నీ రోజులకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా డయాలసిస్ అందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతిరోజు 25 నుండి 30 మంది వరకు డయాలసిస్ సేవలు చేస్తున్నట్లు తెలిపారు. ఒకరికి డయాలసిస్ చేయుటకు కనీసం నాలుగు గంటల సమయం పడుతుందని అన్నారు. అధిక ఒత్తిడి, షుగర్ వ్యాధులు నియంత్రణలో ఉంచుకోవాలని ఆమె సూచించారు. డయాలసిస్ రోగులు ఉప్పుతోపాటు నీటిని తాగడం నియంత్రణలో ఉండాలని సూచించారు. వీరికి మెరుగైన ఆరోగ్య సేవలు అందించుటకు నెఫ్రాలజిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ షబానా అందుబాటులో ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నెఫ్రాలజిస్ట్ డాక్టర్ షబానా,సహాయ సంచాలకులు సీజే వసంత్ కుమార్,ఆర్.ఎం. ఓ.లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ రవి శంకర్,నర్సింగ్ సూపర్డెంట్ మంజుల, నర్సింగ్ అధికారి ఎం.ఆనంద్,డయాలసిస్ కేంద్ర ఇన్చార్జ్ వినోద్,సిబ్బంది శ్రీశైలం,కృష్ణా,శ్రీకాంత్, విద్య, శిరీష,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణలో మందుబాబులకు షాక్.. జూన్ 2 తర్వాత బాదుడు!

తెలంగాణలో మద్యం ప్రియులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. రాష్ట్రంలో త్వరలోనే అన్ని రకాల మద్యం, బీర్ల ధరలు పెరగనున్నాయి. రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 తర్వాత ధరల పెంపుపై అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఈ నిర్ణయం ద్వారా రాష్ట్ర ఖజానాకు అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. గత కొంతకాలంగా మద్యం తయారీ కంపెనీల నుంచి ప్రభుత్వంపై తీవ్ర ఒత్తిడి వస్తోంది. ముడిసరుకుల ధరలు, ముఖ్యంగా సీసాల తయారీ ఖర్చు పెరగడమే ఇందుకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. పశ్చిమాసియా యుద్ధం, కమర్షియల్ గ్యాస్ ధరలు రెట్టింపు కావడం వంటి కారణాలతో సీసాల తయారీ వ్యయం 15 నుంచి 20 శాతం వరకు పెరిగిందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో ధరలను సవరించాలని కంపెనీలు ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. మద్యం ధరల పెంపు, ఆదాయ వనరులపై అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం గతంలోనే ఓ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసింది. ప్రస్తుత మార్కెట్ పరిస్థితులు, పొరుగు రాష్ట్రాల్లోని ధరలను విశ్లేషించిన ఈ కమిటీ రాష్ట్రంలో 25 నుంచి 30 శాతం వరకు ధరలు పెంచవచ్చని ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు తెలుస్తోంది. అయితే, ఒకేసారి ఇంత భారీగా పెంచితే ప్రజల నుంచి వ్యతిరేకత వస్తుందన్న ఆలోచనతో ప్రభుత్వం సుమారు 10 నుంచి 15 శాతం మేరకే పెంపునకు మొగ్గు చూపుతున్నట్లు సమాచారం.